దివ్యాంగులకు స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలోని దివ్యాంగులకు స్వీట్లు పంపిణీ చేశారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను సాంప్రదా య దుస్తులతో వికలాంగుల మధ్య జరుపుకోవడం సేవా తత్పరతకు నిదర్శనమన్నారు. పండుగ సెలవు దినాలలో కూడా విధినిర్వహణలో ఉంటూ, ప్రజాసేవకే తమ జీవితాన్ని అంకితం చేస్తున్న పులివెందుల పోలీసులకు శిరసు వంచి నమస్కరిస్తుట్లు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు చిరంజీవి, హుస్సేన్, ఏఎస్ఐ చంద్రశేఖర స్వామి , కానిస్టేబుల్ శివమహేష్, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సిద్దారెడ్డి, కార్యవర్గ సభ్యులు సునీల్, బషీర్, జగదీష్, మహేష్, గంగాధర్, స్వర్ణలత పాల్గొన్నారు.

వైఎస్సార్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నిక

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల వైఎస్సార్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ఉపాధ్య ఎన్నిక సజావుగా సాగింది. అధ్యక్షుడిగా మాచిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి అలియాస్ చంద్ర, అలాగే ఉపాధ్యక్షుడిగా రత్నం అలియాస్ సాయంకాలం రత్నంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ మేరకు సోమవారం ప్రింటు మీడియాకు సంబంధించిన ఇన్‌చార్జిలతో పాటు పాత్రికేయులు కలిసి రంగనాథస్వామి ఆలయంలో సమావేశమయ్యారు. ప్రెస్‌క్లబ్ గురించి సుదీర్ఘంగా చర్చించారు. ప్రెస్‌క్లబ్ విధి విధానాలు తదితర అంశాలపై కూడా చర్చించి అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నారు. ఈ క్రమంలో అధ్యక్షుడిగా చంద్ర, ఉపాధ్యక్షుడిగా రత్నంల ఎన్నికను అందరూ ఆమోదించారు. దీంతో వారి ఎన్నిక సామరస్యపూర్వకంగా జరిగింది. పాత్రికేయులంటూ ఐక్యత సాధించుకోవాలనే ఉద్దేశంతో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేశారు. బహుశా ఉగాది పండుగ రోజున ప్రెస్‌క్లబ్ ప్రారంభించాలనే నిర్ణయానికి వచ్చారు. ఆ మేరకు సన్నాహాలు ప్రారంభించారు. అధ్యక్ష, ఉపాధ్య ఎన్నికల పట్ల వివిధశాఖలు, వివిధ వర్గాలకు చెందిన వారందరూ హర్షంవ్యక్తంచేస్తూ అభినందనలు తెలియజేశారు.

కార్యకర్తలను పరామర్శించిన జయరామ నాయుడు

విశాలాంధ్ర - రామసముద్రం : ఇటీవల పుంగనూరు నియోజకవర్గం, రొంపిచర్ల మండలంలో చోటుచేసుకున్న ఘర్షణలో భాగంగా అధికార వైకాపా,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి పీలేరు సబ్ జైలుకు తరలించిన సంగతి విదితమే.ఈ నేపథ్యంలో సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పీలేరు సబ్ జైలుకు వెళ్లి ములాకత్ నిర్వహించారు.మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరామినేని జయరామ నాయుడు సుమారు 100 వాహనాలతో పీలేరు వెళ్లి,పట్టణంలో కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి చంద్రబాబుతో కలిసి జైల్లో ఉన్న టిడిపి కార్యకర్తలను పరామర్శించడం జరిగింది.ఈ ర్యాలీతో శ్రీరామినేని అధినేత చంద్రబాబు దృష్టిని ఆకర్షించారు.ఈ సందర్భంగా శ్రీరామినేని జయరామ నాయుడు మాట్లాడుతూ అధికార పార్టీ దాడులు, దౌర్జన్యాలు,అక్రమ కేసులు రోజురోజుకు మితిమీరిపోతున్నాయన్నారు. అయితే వైకాపా తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదన్నారు.దాడులు విధ్వంసాలకు పాల్పడేది అధికార పార్టీ నాయకులు,కార్యకర్తలయితే పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలుపైన కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అదేవిధంగా అధినేత చంద్రబాబు,పుంగనూరు నియోజకవర్గం టిడిపి ఇన్ ఛార్జ్ చల్లా బాబుతో కలిసి కార్యకర్తలను పరామర్శించి వారికి ధైర్యం కల్పించడం జరిగిందన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధైర్యపడవద్దని,ఎంత కష్టమొచ్చినా పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు,తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటరమణ,టిడిపి నాయకులు పెంచుపాడు స్వామి,ముద్దుకృష్ణమ నాయుడు, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా- 10 మందికి గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లి : వాలేశ్వరుని కొండపై ట్రాక్టర్ బోల్తా పడి ఒకే కుటుంబంలోని పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. రామసముద్రం మండలంలో సోమవారం ఉదయం చోటు చేసుకున్న ఘటనపై పోలీసు లు, బాధితుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. రామసముద్రం మండలం, ఆర్ నడింపల్లికి చెందిన విశ్వనాథం కుమారునికి వాలిశ్వరుని కొండపైన తలలీలాలు తీయించుకుని రావ డానికి స్వామి దగ్గరకు ట్రాక్టర్ లో కుటుంబ సభ్యులు15 మందితో బయలు దేరారు. ట్రాక్టర్ మార్గ మధ్యంలోని వాలీశ్వరుని కొండపైకి వెళ్లే సమయంలో మధ్యలో ట్రాలీ కొక్కి ఊడి పోయి ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మొక్కు బడి తీరకనే పడి పది మంది తీవ్రంగా గాయ పడ్డారు. గాయపడిన క్షత గాత్రులను స్థానికులు ప్రైవేటు వాహనాల్లో హుటాహుటిన రామసము ద్రం, మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలిం చారు. గాయపడిన వారంతా వాలెన్న గారి కుటుంబీకులె. గాయపడిన వారిలో లలితమ్మ1, చౌడమ్మ, నంజమ్మ, సీతమ్మ, విజిలమ్మ, సుశీలమ్మ1 వసంతమ్మ, హేమ, మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. ప్రాణాపాయం జరగకపోవడంతో కుటుంబ సభ్యులతో పాటు పోలీసులు స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వాలిస్వరుడే తమను ప్రాణాలతో కాపాడాడని గాయపడిన వారు వాలిన కుటుంబీకులు తెలిపారు. ఘటన సమాచారం అందుకున్న రామసము ద్రం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కోడి పందెం రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లి: కోడి పందెం, పేకాట స్థావరాలపై వేరు వేరు చోట్ల రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి 28 మంది జూదరులను అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి రూరల్ సిఐ సత్యనారాయణ, ఎస్సైలు చంద్రశేఖర్, సుధాకర్ లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం సీటీఎం పంచాయితీ, మిట్టపల్లిలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం అందింది అన్నారు. ఈ మేరకు సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడుల నిర్వహించగా కోడి పందెం ఆడుతున్న 12 మందిని అరెస్టు చేయి 12 వేలు సీజ్ చేశామన్నారు. చీకిల బైలు వద్ద కోడిపందెం ఆడుతున్న స్థావరం పై దాడులు చేపట్టి11 మంది పట్టుబడడంతో వారి నుంచి 12,520 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. స్థానిక కురవంకలో జూదం స్థావరం పై దాడిచేసి ఐదు మందిని అరెస్టు చేసి 4,900 సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐలు, మహదేవన్ నాయక్ ఆదినారాయణ సుబ్రమణ్యం, ఎస్ టి ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు తెలిపారు

ఆశలన్నీ ధనియాల పంటపైనే..

విశాలాంధ్ర- వేముల: రైతులందరూ ధనియాల పంటపైనే ఆశలు నింపుకున్నారు. రెండేళ్ల తర్వాత అదును పదును కలిసి రావడంతో ఈ దఫా ధనియాల పంటను విస్తారంటా సాగు చేశారు. మండలం వ్యాప్తంగా సుమారు 5వేల ఎకరాలకు పంట సాగుచేసినట్లు తెలుస్తోంది. రబీదిశగా సాగు చేసిన ధనియాల పంట దిగుబడి చేతికందే దశకు చేరుకుంది. కేవలం 70రోజుల్లో అతి సులువుగా దిగుబడి ఇళ్లకు చేరే పంటలల్లో ధనియాలు కూడా ఒకటని రైతులు చెబుతున్నారు. వర్షాధారం లేదా నీటి సవతి ఆధారంగా ధనియాల పంట సాగు చేస్తారు. సాగుకు కూడా ఈ ప్రాంత నేలులు అనుకూలించడంతో రైతులు కూడా ధనియాల సాగు పట్ల మక్కువ చూపుతున్నారు. గతంలో 70నుంచి80శాతం మంది రైతులు వర్షాధారంపైనే ఆధారపడి సాగు చేసేవారు. ప్రస్తుతం కృష్ణాజలాలు అందుబాటులో ఉన్న కారణంగా సాగునీటి బోర్లలో నీటిమట్టం కూడా పెరిగింది. ఇప్పుడు 90శాతం మంది రైతులు నీటిసవతిపైనే ఆధారపడి సాగు చేశారు. సస్యరక్షణ చర్యలు కూడా పెద్దగా ఉండవని రైతులు చెబుతున్నారు. పూత సమయంలో గంధకం పొడి చల్లితే దిగుబడికి మంచిదని రైతులు వెల్లడించారు. ఎకరా (దిగుబడి ఇళ్ల చేరే సమయానికి) సుమారు రూ.15నుంచి రూ.20వేల వరకు ఖర్చు వస్తుందని రైతులు చెబుతున్నారు. ఇక ప్రకృతి అనుకూలిస్తే ఎకరాలకు 4నుంచి 6క్వింటాళ్ల ధనియాలు తయారవుతాయని రైతులు సూచన ప్రాయంగా తెలిపారు. ప్రస్తుతం క్వింటా ధర రూ.3400 నుంచి రూ.4వేల వరకు ఉందని రైతులు వెల్లడించారు. అయితే ఈ దఫా ధనియాల పంటకు ప్రకృతి కాస్త అడ్డంకిగా మారింది. పూతదశలో చినుకులు రాలాయి. అలాగే మబ్బులు కూడా వెంటాడాయి. దీని వల్ల దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు తెలిపారు. ఏది ఏమైనా ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సాగు చేసిన ధనియాల పంట వల్ల రైతులకు మేలు కలగాలని ఆశిద్దాం..

'తుంగా' ఇంట కనుమ సంబరం

వ్యవసాయ క్షేత్రంలో ఘన విందు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక పురపాలిక 5వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకటరామిరెడ్డి సంక్రాంతి కనుమ పర్వదినాన్ని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, అధికార వైసీపీ పలువురు శ్రేణులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. తొలుత ఇక్కడి తన స్వగృహంలో రెండు రోజుల పాటు సంక్రాంతి పర్వదిన వేడుకలను జరుపుకున్న నేపథ్యంలో సన్నిహితులు తెచ్చిన కేక్‌లను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పలువురు ఆయనను కలిసి పూలమాలలు, దుశ్శాలువలతో తుంగాను ఘనంగా సత్కరించారు. అనంతరం సోమవారం తన స్వగ్రామమైన సింహాద్రిపురం మండలం రావులకొలను గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో కనుమ వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. విందు భోజనాలతో ఆహుతులను సంతృప్తి పరిచారు. ఈ సందర్భంగా అక్కడి మామిడి, చీన చెట్ల మధ్య పచ్చటి ఆహ్లాదక వాతావరణంలో ఆహుతులు కొద్దిసేపు సేద తీరారు. ఈ సందర్భంగా తుంగా మాట్లాడుతూ ఈ సంక్రాంతి అందరి జీవితాలలో ముఖ్యంగా కర్షకుల లోగిళ్లు పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డితో పాటు నవీన్‌రెడ్డి, అజయ్, గణేష్, తుంగా జగన్నాథ్‌రెడ్డి, విష్ణు, గణేష్, శివ, సూరి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, ఉమ్మడి భాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొలం రెడ్డి విజయమ్మ అధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయం అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ,ఎంపి మిథున రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ల సహకరం అభినంద నియమం అని మున్సిపల్ వైస్ చైర్మన్ పొలం రెడ్డి దశరథ రామి రెడ్డి ,ఆలయ చైర్మన్ పొలం రెడ్డి విజయమ్మ లు అన్నారు .సంక్రాంతి సంబరాలలో బాగంగా కనుమ వేడుకలను అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయం నందు మున్సిపల్ వైస్ చైర్మన్ పొలం రెడ్డి దశరథ రామి రెడ్డి ,ఆలయ చైర్మన్ పొలం రెడ్డి విజయమ్మల అధ్వర్యంలో అర్చకులు గోమాతకు సంబరంగా పూజలు నిర్వహించారు .గో పూజా కార్యక్రమంలో కన్నడ భక్తులుతో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు .పశుగ్రాశాన్ని,బెల్లం అన్నం ను గోమాతకు తినిపించి అన్నమయ్య జిల్లా ప్రజలు పాడిపంటలతో, సస్యశ్యా మలంగా ఉండేలా చూడాలని గోమాతను ప్రార్థించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గోమాతను ఆరాదించి పూజించిన యెడల సర్వపాపాలు సంహరించిపోతాయని పురాతన కాలం నుండే ప్రతి ఒక్కరు ప్రగాడంగా విశ్వసిస్తూన్నారన్నారు .మనవ మనుగడకు తోడూ నిడగా ఉంటూ పంటలు పండించేందుకు సహకరిస్తున్న పసువులను ప్రతి ఒక్కరు పుజించుకోవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు .ప్రతి ఏడాది కుడా అలయ ప్రాంగణంలో అర్చకులు ,కమిటీ సబ్యులుతో కలిసి గోమాత పూజను నిర్వహించడం జరుగుతుందన్నారు .అదే విదంగా రేపు నెలలో జరగబోవు స్వామి వారి బ్రహ్మోత్సవాలకు కుడా కావాల్సిన ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు .సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు .అన్నమయ్య జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యే ల సహకారంతో 15సెంట్ల స్థలం లో 92 రూములు నిర్మాణాలు కుడా త్వరలో నే ప్రారంబిస్తామన్నారు .వెండి రథాన్ని చేయించేందుకు ఏర్పాట్లు చేసామని అందుకు కావాల్సిన టెండర్లను కుడా సిద్దం చేస్తున్నామన్నారు . ఆలయంలో నిత్యన్నాదానం జరిగిందేకు సహకరించిన దాతలకు,భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఫిబ్రవరి 1 నుంచి దేవాదాయ శాఖ తరపున నుంచే ప్రతి రోజు అనందనం కార్యక్రమం జరుగుతుందన్నారు .దీనికి సహకరించిన దేవాదాయ శాఖ కమీషనర్ ,కలెక్టర్ గిరిషా పీస్,ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి లకు, పాదాభివందనాలు తెలియజేశారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం : టీడీపీ



విశాలాంధ్ర- రాయచోటిటౌన్: మైనార్టీల పక్షపాతి అని చెప్పుకున్న జగన్మోహన్ రెడ్డి మైనార్టీల పట్ల క్రూ రంగా ప్రవర్తిస్తు న్నారని రమేష్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. పీలేరు సబ్ జైలు నందు అక్రమంగా అరెస్టు అయిన వారిని పరామర్శించేందుకు వస్తున్న నారా చంద్ర బాబు నాయుడుకి సంఘీభావంగా రాయచోటి నుండి మాజీ శాసనసభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గారి ఆధ్వర్యంలో 700 మంది వచ్చారన్నారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి గారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో భయపడించే విధంగా జగన్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని మైనార్టీ ఓట్లతో గద్దెనెక్కి మైనార్టీ లకు ద్రోహం చేస్తున్న నాయకుడు జగన్ రెడ్డి అన్నారు. ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారన్నారు పీలేరు సబ్ జైలు వద్దకు తండోపతండా లుగా వేలాదిమంది కార్యకర్తలు అభిమా నులు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చే సంఘీభావం తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, పార్లమెంటరీ అధికార ప్రతినిధి వటాన్ నిసార్, పార్లమెంటరీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అబుజరస, మండల ఉపాధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి. సంబేపల్లి మండల అధ్యక్షులు రెడ్డయ్య యాదవ్, అత్తర్ జావీద్, మతిన్ అతావుల్లా ఇనాం రవీంద్రనాయుడు,రెహమాన్, ఇలియాస్,సత్య రెడ్డి వాటన్ సలీం సవుద్ జాఫర్ ఫయాజ్ మహబూబ్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత రైల్వేకోడూరు

విశాలాంధ్ర-గాలివీడు: ఆటలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతుందని టీడీపీ సీనియర్ నాయకులు చిన్న గంగిరెడ్డి కుమారుడు మండల టీడీపీ యువ నాయకులు ,జిల్లా మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహకులు కరిమిరెడ్డి కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని గోరాన్ చెరువు గ్రామం కరిమిరెడ్డి గారి పల్లెలో కరిమిరెడ్డి బొజ్జమ్మ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలు సోమవారం ముగిశాయి.అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు జట్టు విజేతగా నిలవగా రెండో స్థానంలో గాలివీడు మండలం కరిమిరెడ్డి గారిపల్లి జట్టు, మూడో స్థానంలో పీలేరు జట్టు నిలిచాయి. విజేతలకు ట్రోఫి నగదు ప్రోత్సాహకాలను కరిమిరెడ్డి చిన్న గంగిరెడ్డి, కుమార్ రెడ్డి లు అందజేశారు.రైల్వేకోడూరు విజేత జట్టు కెప్టెన్ కరీముల్లాకు రూ.30 వేల నగదు, మెమెంటోను, ద్వితీయ స్థానంలో నిలిచిన కరిమిరెడ్డిగారి పల్లె జట్టు కెప్టెన్‌కు రూ.20 వేల నగదు, తృతీయ స్థానంలో నిలిచిన పీలేరు టీం కెప్టెన్ కు రూ.10 వేలు నగదు, మెమోంటో లను అందజేశారు.ఈపోటీలకు కోచ్, మెయిన్ రిఫరీగా గౌస్,అంపైర్ ఫయాజ్ లు వ్యవహరించారు., బహుమతులు ప్రదానోత్సవంలో కరిమిరెడ్డి బొజ్జమ్మ కుటుంబసభ్యులు,మాజీ ఎంపిటిసి సభ్యులు రెడ్డి ప్రసాద్ రెడ్డి,కడప చైతన్య విద్యాసంస్థలు ఎజిఎం రమణ,అనంతపురం నారాయణ విద్యాసంస్థల ఎజిఎం రమేష్,ఆనంద్ రెడ్డి, మురళీధర్ రెడ్డి,బయారెడ్డి, ఈశ్వరయ్య గ్రామస్తులు,మూడు రోజుల టోర్నమెంట్ పాల్గొన్న స్థానిక క్రీడాకారులు,మండల సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల్లో క్రికెట్ పోటీలు

విజయం సాధించిన చింతరాచపల్లె టీమ్

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : మండలం మంటపం పల్లె గ్రామంలో సంక్రాంతి సందర్భంగా క్రీడాపోటీల్లో భాగమైన క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఒంటిమిట్ట మండలంలోని 15 జట్లు పాల్గొన్నాయి. అంతిమంగా కనుమ పండుగ రోజు మంటపంపల్లె టీమ్ చింతరాచపల్లె టీమ్ ఫైనల్‌కు చేరుకున్నాయి. ఫైనల్‌లో విజేతగా చింతరాచపల్లె గ్రామానికి చెందిన కెప్టెన్ శీను ఆధ్వర్యంలో మంటపంపల్లెపై విజయదుందుబి మోగించి కప్, ప్రైజ్ రూ.60వేలు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా శీను మాట్లాడుతూ అందరం సంయుక్తంగా ఆడి ఈ గెలుపు మా చింతరాచపల్లె గ్రామ ప్రజలకు అంకితం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతరాచపల్లె టీమ్ మెంబర్లు పాల్గొని కప్ గెలుచుకున్న ఆనందంలో సంక్రాంతి, కనుమ సంబరాలు చేసుకున్నారు.

తెలుగుదనం ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు: సీఐ

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : సంక్రాంతి సందర్భంగా పోలీసులందరు సాంప్రదాయ దుస్తుల్లో తెలుగుదనం ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు సీఐ పురుషోత్తమరాజు, ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఒంటిమిట్ట మండలంలోని ముకుందాశ్రమం వద్ద వృద్ధాశ్రమంలో వృద్దులందరికీ అల్పాహారం ఏర్పాటు చేసి వారిని ఆప్యాయంగా పలుకరించి మీకు మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఒంటిమిట్ట పోలీసుస్టేషన్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చిన అతిథులకు బెడ్లు, ఫలహారం అందజేశారు. అనంతరం ఒంటిమిట్ట సర్కిల్ కార్యాలయంలో సీఐ ఆధ్వర్యంలో పోలీసులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు తెలుగుదనం ఉట్టిపడేలా ఇలాంటి కార్యక్రమా లు నిర్వహిస్తున్నామన్నారు. పోలీసులందరు సాంప్రదాయ దుస్తులు ధరించడం శుభసూచికమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ పురుషోత్తమరాజు, ఎస్ఐ మధుసూదన్‌రావు, ఏఎస్ఐ గౌరీ, హెడ్‌కానిస్టేబుల్ సుబ్బయ్య, నారాయణ, మల్లి, ఎస్‌బిఎస్ కానిస్టేబుల్ సుబ్బారెడ్డి, మహిళా కానిస్టేబుల్ జయరాణి, పెద్దఎత్తున పోలీసులు పాల్గొన్నారు.

వివేకానంద స్ఫూర్తితో సమాజ సేవ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : వివేకానంద వారి నుండి ఎంతో స్ఫూర్తి పొందిన మనం సమాజ సేవ అలవాటు చేసుకొని తద్వారా సమాజ నిర్మాణానికి అవసరమైనప్పుడు సేవ చేయాలని ప్రముఖ బిసి నాయకులు గోవిందు నాగరాజు అన్నారు. వివేకానంద జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ యువజన దినోత్సవలలో భాగంగా సమాజ సేవ రోజును నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో గాయత్రి మహిళా స్వయం సహాయక సేవా సంఘం వారు స్థానిక జిల్లా పరిషత్ దగ్గర ఉన్న నవ జీవన్ నివస్ నిరాశ్రయుల గృహంలో అందరికీ పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు నారాయణమ్మ తదితురులు పాల్గొన్నారు.

వైసిపి,బిజెపిల కోటలకు బీటలు మాయావతితోనే సాధ్యం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఐరన్ లేడీ బెహన్ కుమారి మాయావతితోనే వైసిపి, బిజెపిల కోతలకు బీటలు పారతయనీ బి.ఎస్.పి కడప జిల్లా ఇంఛార్జి సగిలి గుర్రప్ప తెలిపారు. ఆమె జన్మదిన వేడుకలను కడప జిల్లా కమలాపురం నియోజవర్గంలోని చెన్నూరు దళిత గ్రామం నందు బి.ఎస్.పి అసెంబ్లీ అధ్యక్షుడు రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా ఇన్చార్జి సగిలి గుర్రప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎస్ జయరాం, ఉపాధ్యక్షులు బాలచంద్రలు హాజరై మాట్లాడుతూ మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో బహుజన సమాజ్ పార్టీని స్థాపించిన మాన్యశ్రీ కాన్సిరాం నాయకత్వంలో ఒక సామాన్య దళిత మహిళ బహుజన్ సమాజ్ పార్టీ జెండాను దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌కు నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పని చేశారాన్నారు. ఎక్కడ లేని విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం, రక్షణ కొరకు అనేక పథకాలను చేపట్టి దేశంలోనే గొప్ప నాయకురాలుగా ముందడుగు వేసిందని కొనియాడారు. త్వరలో దేశవ్యాప్తంగా జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బెహన్ కుమారి మాయావతి నాయకత్వంలో బహుజన సమాజ్ పార్టీ అధికారం చేపట్టి భారత దేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ఈవిధంగా అయితేనే బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా రక్షణ కల్పించబడుతుందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు అసెంబ్లీ అధ్యక్షులు నాగరాజు, కమలాపురం అసెంబ్లీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున విద్యార్థులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట : జగన్ రాజు మందపల్లె క్రికెట్ టోర్నమెంట్ విజేత చెర్లో పల్లె టీం విన్నర్స్ కు 35000, రన్నర్స్‌గా నిలబడిన మందపల్లె టీం కు 20000 నగదు బహుమతి అందజేశారు. రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జగన్మోహన్ రాజు ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మండలం మందపల్లిలో నిర్వహించిన పోటీలలో విజేతగా రాజంపేట మండలం చెర్లోపల్లె టీం నిలిచింది. ముగింపు వేడుకలు సోమవారం మందపల్లిలో జగన్ మోహన్ రాజు తరపున మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, ఇతర పార్టీ నాయకులు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విన్నర్స్ జట్టు చెర్లోపల్లి టీంకు 35,000 నగదు ట్రోఫీని అందజేశారు. రమేష్ జట్టు మందపల్లికు టీడీపీ మండల నేత రాము యాదవ్ 20,000 నగదు, ట్రోఫీని అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా 1000 రూపాయలు సుధాకర్ కి ఇవ్వడం జరిగింది. మ్యాన్ ఆఫ్ ద సీరియస్‌గా సుధీర్‌కి మెమొంటో బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందపల్లి గ్రామ ప్రజలతో పాటు ఇరుజట్లు పాల్గొన్నాయి. వారితో పాటు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మహమ్మద్ సోహెల్, తులసి నాగేంద్ర, కంట శివ, శివకుమార్ రాజు, ఆర్గనైజర్స్ నరహరి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రాజకీయం రసవత్తం.!

నియోజకవర్గాల బలోపేతంపై ప్రధాన పార్టీల దృష్టి- సామాజిక వర్గాల ఆధారంగా బలమైన నేతలు టికెట్ కోసం ప్రయత్నాలు- జిల్లాలో పట్టు కోసం బిజెపి- జనానికి దగ్గరగా జనసేన - జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కార్యక్రమాలు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లాలో రాజకీయం వేడెక్కుతోంది.. రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాలకు అనుగుణంగా జిల్లాలో అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీ నేతలు అప్రమత్తమవుతున్నారు. ఆరోపణలు, ప్రత్యా రోపణలు చేసుకుంటూనే వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గ కేంద్రాలలో పట్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరికి వారే తమ క్యాడర్ బలోపితంపై దృష్టి పెడుతున్నారు. ఎలాగైనా పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకుని వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు నియోజక వర్గాలపై దృష్టి పెడుతున్నారు. తమ క్యాడర్ ను పెంచుకొని ప్రయత్నాలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా పోటీ చేసేందుకు నేతలు సిద్ధమవుతున్నారు అంటూ ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. అన్న మయ్య జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఒకవైపు నియోజకవర్గాలలో భారీ ప్రచారాలను నిర్వహిస్తూనే జంప్ జిలానిలపై దృష్టి పెడుతున్నారు.వారిని పార్టీలో చేర్చుకుంటూనే బలమైన నేతలను బరిలో దించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.అధికార పార్టీ మినహా ప్రతిపక్ష పార్టీల నేతలు సామాజిక సమీకరణాలకు అనుగుణంగా బలమైన నేతలకు గాలం వేస్తున్నారు.

నవరత్నాలపై ఎనలేని ధీమాతో: రాష్ట్రంలో ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించినా పోటీ చేసేందుకు జిల్లాలోని ప్రధాన పార్టీల నేతలు సిద్ధమవుతున్నారు. అధికార పార్టీకి అభ్యర్థుల ఇబ్బందులు లేకపోవడంతో సిట్టింగ్ లుగా ఉన్న ఎమ్మెల్యేలు మరింత బలం పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. నవరత్నాల పైనే ఎనలేని ధీమాతో వైసీపీ నేతలు నియోజకవర్గంలోనే తిరుగుతూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈసారి సర్వే ఆధారంగా సీట్లు కేటాయింపు ఉండడంతో తమకు అనుకూలంగా వచ్చేందుకు పథకాల అమలతో పాటు సమస్యల పరిష్కారం కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.పెండింగ్ పనులకు శంకుస్థాపన చేస్తూ, కొత్త పనులకు అనుమతులు తీసుకుంటున్నారు. రోడ్లు,కార్యాలయాల భవనాలు, పాఠశాలలు ఇతర అభివృద్ధి పనులు చేపడుతూ నియోజకవర్గంలో మరింత బలం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు జిల్లాల పునర్విభజనలో రాజంపేట, రైల్వే కోడూరు ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరగడంతో ప్రభుత్వంపై కొంత మేరకు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

సత్తా చాటాలనే పట్టు మీద టిడిపి: జిల్లాల పునర్విభజన తర్వాత తొలిసారి జరిగే ఎన్నికల్లో అన్నమయ్య జిల్లాలో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లో బలమైన నేతలను బరిలో దించి సత్తా చాటాలనే పట్టు మీద టిడిపి నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో ఎలాగైనా గట్టి పోటీ ఇవ్వడంతోపాటు వీలైనన్ని స్థానాలను గెలుచుకోవాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గాలలో బలమైన నేతలను బరిలో దించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గాల ఇన్చార్జిలుగా ఉన్న నేతలతోపాటు సామాజిక వర్గాల ఆధారంగా ఆయా నియోజకవర్గాల పరిధిలో ఉన్న నేతల అభిప్రాయాలు కూడా తీసుకుంటూ గెలుపే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నారు. నియోజకవర్గాలలో ఈసారి పోటీ ఎక్కువగా ఉండడంతో ముందస్తుగానే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. రాజంపేట నియోజకవర్గంలో ఇద్దరు బలమైన నేతలు ఇప్పటినుంచే టికెట్ కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూనే నియోజకవర్గాలలో పట్టు సాధిస్తున్నారు.

జిల్లాలో పాగా వేసేందుకు చూస్తున్న బిజెపి: జిల్లా కేంద్రంలో పాగా వేసేందుకు బిజెపి నేతలు ప్రయత్నం చేస్తున్నారు. అవకాశం దొరికినప్పుడల్లా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో కొన్ని చోట్ల బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తుంది. ప్రజా పోరు కార్యక్రమాన్ని నిర్వహించి అధికార పార్టీ అవినీతిని ప్రజలకు అర్థమయ్యే విధంగా ఎండగట్టారు.

జనానికి దగ్గరగా జనసేన: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు జనసేన ప్రజలకు దగ్గరవుతోంది. రానున్న ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాలలో పోటీ చేసేందుకు జనసేన నేతలు సిద్ధమవుతున్నారు. కుల సంఘాలు, ఇతర సంఘాల నేతలను చేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తమ పార్టీ నుంచి కూడా అన్ని నియోజకవర్గాలలో బలమైన అభ్యర్థులను దించే ప్రయత్నాలు చేస్తున్నారు.ఇప్పటికే జనసేన జనానికి దగ్గర అయ్యేందుకు నియోజకవర్గాలలో ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

మత సామరస్యానికి ప్రతీక కడప

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మత సామరస్యానికి ప్రతికైన కడపలో ఒకరి పండుగలను ఒకరు గౌరవించుకోవడం విందు భోజనాల్లో పాల్గొనడం జరుగుతుందని టిడిపి కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం హరిటవర్స్ వద్ద ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. నగరంలోని ముస్లింలను ప్రముఖులను పార్టీలకు కులాలకు అతీతంగా ఆహ్వానించారు. అందరికీ గత 15 సంవత్సరాలుగా ఈ విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇలాంటి విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందని కులమతాలకు అతీతంగా ఒకచోట కలిసి విందు భోజనం చేయడం మంచి సాంప్రదాయమన్నారు. తెలుగుదేశం పార్టీలో తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పండుగలకు కానుకలు అందజేసే వారిని హిందువులకు సంక్రాంతి కానుక ముస్లింలకు రంజాన్ తోఫా క్రిస్టియన్లకు క్రిస్మస్ కానుకను అందజేసే వారిని ఆ సాంప్రదాయం పేద ప్రజల్లో ఆనందం కలిగించేదని అన్నారు. తాను పిలవగానే విందు భోజనానికి హాజరై ఆతిథ్యాన్ని స్వీకరించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని 28 డివిజన్‌లోని డివిజన్ ఇంచార్జ్ రాఘవ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు కారణంగా స్థానిక మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది. ఇందులో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ ఇన్చార్జ్ వివిఎస్ అమీర్ బాబు పాల్గొని స్థానిక మహిళలకు బహుమతులు అందజేయడం జరిగినది. కార్యక్రమంలో కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేశ్ యాదవ్, కడప పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బుర్రి రెడ్డి యాదవ్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు నాసర్ అలీ, పదకొండవ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సలావుద్దీన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని హరిటవర్స్‌లో టిడిపి సీనియర్ నాయకులు బి.హరి ప్రసాద్ సంక్రాంతి విందును ఇచ్చిన సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, హరి ప్రసాద్‌ను ఘనంగా సన్మానించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ పండుగలు మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తున్నాయని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ ముస్లిం ఐక్య వేదిక నగర అధ్యక్షులు జమీర్ ముస్లిం ఐక్య వేదిక నాయకులు షైక్ ఖాజా కార్యక్రమంలో నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-లింగాల: లింగాలలో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని వైసీపీ కడప పార్లమెంటరీ సెక్రటరీ సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నారు. ఈ పోటీలల్లో మహిళలు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అందమైన రంగవల్లులు మన సంస్కృతీ సంప్రదాయాలకు నిదర్శనమన్నారు. ధాన్యరాసులు ఇంటికి చేరిన వేళ సంక్రాంతి పండుగ జరుపుకోవడం పండుగ విశిష్టతకు అద్దంపడుతుందన్నారు. అందరూ సుఖసంతోషాల నడుమ వర్ధిల్లాలని, పసిడి రాసులతో సిరిసంపదలతో తులతూగుతూ ఉండాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మీనారాయనమ్మ, ఏపీఎమ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గ్రామోత్సం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో సోమవారం శ్రీవృషభాచలేశ్వరస్వామి గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఏటా సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని స్వామివారిని ఊరేగించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో పట్టణ పురవీధుల గుండా నిర్వహించిన గ్రామోత్సవ వేడుకలకు భక్తులు నీరాజనం పట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ కురాకుల వెంకటేసు ఆధ్వర్యంలో కన్నుల పండుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

యాకోబు దంపతులకు సత్కారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దొరసానిపల్లె మాజీ సర్పంచ్ ప్రాప్తం యాకోబు దంపతులను పాస్టర్ సంతోష్‌కుమార్ దంపతులు సత్కరించారు. ఆదివారం ఉదయం బుడగజంగం కాలనీలోని చర్చిలో యాకోబు దంపదులు చర్చిలోని మహిళలకు చీరెలు, సండే స్కూల్ పిల్లలకు గిఫ్ట్‌లు ప్రధానం చేశారు. ఈ సంధర్బంగా చర్చి సంఘుస్థాపకులు ప్రాప్తం కాంతయ్య మాట్లాడుతూ చర్చిలోని మహిళలకు, సంజే స్కూల్ పిల్లలకు బహుమతులు అందించిన యాకోబు దంపతులు, అనిల్ దంపతులను సత్కరించడమే కాకుండా, గురువు గారిని, గురువులమ్మ గారిని సత్కరించడం ఎంతో ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘుపెద్దలు పాల్గోన్నారు.

ముగిసిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా అటు పల్లెలూళ్లతో పాటు పట్టణాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిశాయి. ఏడాదిలో తొలిసారిగా జరుపుకునే సంక్రాంతి పండుగ సరికొత్తదనం తెచ్చిపెడు తుందని ప్రజలు భావిస్తారు. ఈ పండుగలకు ఇతర ప్రాంతాలలో ఉన్న వ్యాపారులు, ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మికులు, విద్యార్థులు భోగి పండుగ ముందురోజే వారివారి స్వగ్రామాలకు చేరుకున్నారు. ఎంచక్కా కుటుంబ సభ్యులు బంధు మిత్రాదులతో కలిసి పండగు చేసుకున్నారు. భోగి, సంక్రాంతి, కనుమ మూడురోజుల పాటు పండుగను ఘనంగా నిర్వహించారు. ఏడాది పొడవునా ఆయురారోగ్యాలతో పాటు బోగభాగ్యాలను ప్రసాదించాలని, కరువు కాటకాలు, ప్రకృతి వైపరీత్యాలు, ముఖ్యంగా ఒమైక్రాన్ బిఎఫ్-7 వంటి వేరియంట్లను విముక్తి కల్పించాలని భగవంతుడిని వేడుకున్నారు.

సంప్రదాయ వస్త్రదారణలో పోలీసులు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలో పోలీసులు సంప్రదాయ వస్త్రదారణంలో కనిపించారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని అందరూ పంచకట్టులో విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి అంటే ఇంటి ముందు అందమైన రంగవల్లులు, పిండి వంటలు, చిన్న పిల్లల సందడి ఇవి మాత్రమే కాకుండా పండుగంటే సంప్రదాయ దుస్తులు ధరించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పండుగ నాడు మహిళలు పట్టు చీరల్లో మెరిస్తే మగవారు పంచ కట్టుతో అదరగొట్టారు. అయితే ఎప్పుడు ఖాకీ దుస్తుల్లో ఉండే పోలీసులు పంచలు కడితే.. మకర సంక్రాంతి పండుగ రోజు విధులకు మాత్రం తెలుగుదనం ఉట్టిపడేలా భారతీయ సాంస్కృతి సాంప్రదాయాల ప్రకారం పట్టు పంచకట్టులోచూపరులను ఆకట్టుకోవడం విశేషం.

బుల్లెట్ బైకు చోరీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని సాయినగర్‌లో గత రెండు రోజుల క్రితం అర్థరాత్రి మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, ప్రముఖ ట్రాన్స్ పోర్టు నిర్వాహకులు కల్లూరు గంగాధర్‌రెడ్డికి (కెఓఆర్) చెందిన బుల్లెట్ మోటారుబైక్‌ను గుర్తుతెలియని వ్యక్తి అపహరించుకువెళ్లారు. గంగాధర్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శనార్థం వెళ్లడం జరిగింది. తన బుల్లెట్ మోటారు బైక్‌ను ఇంటి బయట ఉంచిన నేపథ్యంలో ఇదే అదునుగా భావించిన దుండగుడు దీనిని తస్కరించడం జరిగింది. పుణ్యక్షేత్రం నుండి తిరిగి ఇంటికి వచ్చిన గంగాధర్‌రెడ్డి తన మోటారు బైకు చోరి గురైందని గ్రహించి సీసీ కెమెరా పుటేజీలను పరిశీలించగా అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఓ వ్యక్తి కొద్దిసేపు అక్కడే తచ్చాడి అనంతరం బైకును తీసుకెళ్లినట్లు స్పష్టంగా కనిపించింది. దీంతో గంగాధర్‌రెడ్డి ఎర్రగుంట్ల పోలీసులను ఆశ్రయించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని శిల్పారామంలో సోమవారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్ర మాలు అలరించాయి. సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో భాగంగా పరిపాలనాధికారి సుధాకర్ పర్యవేక్షణలో ఈ ప్రదర్శనలు నిర్వహించారు. శని,ఆది,సోమవారం రోజుల్లో నిర్వహించిన సంక్రాం తి ఘనంగా ముగిశాయి. సోమవారం రోజున పారిశ్రామికవేత్త, ప్రసాద్ కోలా అలాగే బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్‌ల సహకారంతో మాస్టర్ రాజా, పులివెందుల రాజా కళా నిలయం మాస్టర్ రాజా శిష్య బృందం ఆధ్వర్యం లో జానపదం వెస్టన్ , నృత్యాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రంగుల పండుగ సంక్రాంతి రైతుల పండుగ సంక్రాంతి, రంగు పతంగం సంక్రాంతి పతంగం, సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా, హర హర శంభో , సందల్లే సందల్లే సంక్రాంతి సందల్లే, హైలో హైలెస్సారే హరిదాసులు వచ్చరే దోసిట తదితెర సంక్రాంతి పండుగకు సంబంధించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను రంజింపజేశారు. కార్యక్రమంలో శిల్పారామం సిబ్బందితో పాటు స్నేహితఅమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ సుధాకర్ అభినందనలు తెలియజేశారు.

వాల్మీకి రామాయణ గ్రంధావిష్కరణ సభ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : డాక్టర్ వేమిరెడ్డి సులోచనాదేవి రచించిన తిరుమల తిరుపతి దేవస్థానములు ప్రచురణ "ఏ కంపెండియమ్ ఆఫ్ నేమ్స్ ఇన్ ది వాల్మీకి రామాయణ" గ్రంధావిష్కరణ సభా కార్యక్రమం 22.01.23 ఆదివారం 10 గంటలకు కడప నగరంలోని ఐఎమ్ఎ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ పుత్తా బాలిరెడ్డి తెలిపారు. సభాధ్యక్షులుగా భారత భారతి పుత్తా పుల్లారెడ్డి, ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ మధురాంతకం నరేంద్ర, గ్రంథ సమీక్షకులుగా సిలికాన్ ఆంధ్ర విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ లింగ్విస్టిక్ డాక్టర్ అద్దంకి శ్రీనివాస్, ప్రత్యేక అతిధి కడప శ్రీ అన్నపూర్ణ నిత్యాన్నదాన క్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు గండ్లురు నారాయణరావు పాల్గొననున్న ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని కోరారు.

పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-పులివెందుల: కరోనా వంటి వైరస్ శరవేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై అధికారు లు ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, అవసరమైతే ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆటో ద్వారా ప్రచారం నిర్వహించాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపలి కిశోర్, స్వతంత్ర శాస్త్రవేత్త శివశంకర్‌లు కోరారు. స్థానిక ఎస్‌పిఎఫ్ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ శుభ్రతపై అవగాహనలేని కొంత మంది ప్రజలు బహిరంగ ప్రదేశాలల్లో ఉమ్మివేస్తూ అపరిశుభ్రతకు గురిచేస్తున్నారన్నారు. ఇలాంటి వారికి పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తే కొంత మార్పు వస్తుందన్నారు. ఆరోగ్య విషయాలలో అనుమానాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలు పాటించి కరోనా నియంత్రణకు కృషి చేయాలని వారు కోరారు.

కన్నుల పండువలా పారువేట ఉత్సవం

గ్రామోత్సవంలో పవనపుత్రుడు- భక్తులకు అభయమిచ్చిన అంజన్న

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక నడి ఊరులోని శ్రీరామాలయం నుండి గ్రామోత్సవంగా బయలు దేరిన పవనపుత్రుడు శ్రీ ఆంజనేయస్వామి సోమవారం పురవీధుల్లో భక్తులకు అభయమిస్తూ అలరించారు. సంక్రాంతి కనుమ పర్వదినంలో భాగంగా ఈ ఉత్సవం కన్నుల పండుగలా సాగింది. ముద్దనూరు రోడ్డు నుండి కడప రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణం వరకు కొనసాగిన ఈ గ్రామోత్సవంలో దారి పొడవునా భక్తులు స్వామి వారికి కొబ్బరికాయలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు తాళాలతో ఆలపిం చిన భక్తిగీతాలు భక్తులను అలరించాయి. గురువు బాబ్జీ సారథ్యంలో నిర్వహించిన చెక్కభజన విన్యాసాలు చూపరులను ఓలలాడించాయి. పురప్రముఖులు అగ్రభాగాన నడువగా మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్లతో గ్రామోత్సవం సాగింది. అనంతరం భక్తుల దర్శనార్థం స్వామి వారిని కొన్ని గంటల పాటు యార్డు ఆవరణలో కొలువుదీర్చారు. పట్టణంలోని అనేకప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆంజనేయస్వామిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పారువేట ఉత్సవంలో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాత్రి నడి ఊరులో స్వామి వారి ఊరేగింపు కొనసాగింది.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు: బీజేపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు వీస్తున్నాయని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు వీస్తుంటే, మరో ప్రక్క తెలుగుదేశం పార్టీ చంద్రబాబు, జనసేన పార్టీ పవన్‌కళ్యాన్‌లు పరుగులు తీస్తుంటే భారతీయ జనతాపార్టీ ప్రజా పాలన, అభివృద్ధి వైపు చూస్తుందని అన్నారు. రాష్ట్రంలో పరిస్థితి పై విధంగా ఉంటే ప్రొద్దుటూరులో మాత్రం టీడీపీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఒక ఒప్పందం కుదుర్చుకొని ప్రొద్దుటూరులో ఉంటే మీరు అయిన ఉండాలి, లేదా మేము అయినా ఉండాలి ఇతర పార్టీలను ముందుకు సాగనివ్వని అన్న చందంగా ఉందన్నారు. అందులో భాగంగానే గత అక్టోబర్ నెలలో టీడీపీ నేత అక్రమ అరెస్ట్‌కు నిదర్శనం అన్నారు. ఈ మూడు నెలలు ప్రొద్దుటూరులో పరిస్థితులు గమనిస్తే టీడీపీ మరియు వైసీపీ ఎమ్మెల్యే ఒప్పంద భాగోతం బయట పడిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, శరత్‌బాబు, రామసుబ్బయ్య, కందుకూరు వెంటకసుబ్బన్న, తోట సుబ్బారావు, ఉప్పలపాటి రాజన్న, మట్టి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అపద్దాలు మాట్లాడటం బీజేపీకే చెల్లు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: అపద్ధాలు మాట్లాడటం బీజేపీ నేతలకే చెల్లుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపురెడ్డి, దస్తగిరిలు పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ నాయకులు గొర్రె శ్రీనివాసులు ప్రొద్దుటూరు టీడీపీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని మాట్లాడటం సబబుకాదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారి అధినాయకులు మొదలు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఏ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా విజయం కైవసం చేసుకోవాలన్న ధీమా గల వ్యక్తులు అని అన్నారు. ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి, దానధర్మాలు, దాతృత్వమే 2024ఎన్నిక ల్లో విజయాన్ని చేకూరుస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని ప్రజలు కల్లారా చూస్తున్నారని, బీజేపీ నాయకులు చేసే వ్యవహారాలు ప్రజలు గమనిస్తున్నారని ఇది తెలుసుకొని బీజేపీ నాయకులు మాట్లాడాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సుధాకర్ పాల్గొన్నారు.

మంచి కార్యకర్తను కోల్పోయాం: బత్యాల

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని చిన్నకొత్తపల్లె గ్రామానికి చెందిన కొత్తపల్లె బాబు మృతి చెందడం చాలా బాధాకరమని తెలుగుదేశం పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయిందని రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి, రాజంపేట అసెంబ్లీ ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు అన్నారు. శనివారం కొత్తపల్లె బాబుకు రాత్రి 9 గంటల సమయంలో గొంతు పట్టుకోవడంతో అతన్ని 108కు ఫోన్ చేసి రిమ్స్‌కు తరలించారు. మార్గమధ్యలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతని అన్న కొత్తపల్లె బొబ్బిలిరాయుడు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారని కొత్తపల్లె బాబుకు కుమార్తెను ఇచ్చిన మామ మామిడి శ్రీనివాసులు ఒంటిమిట్ట మండలంలో సుదీర్ఘకాలంగా టీడీపీకి పార్టీ అధ్యక్షులుగా అనేక సేవలు చేసి పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న మామిడి శ్రీనివాసులు అల్లుడు బాబు మృతి చెందడంతో చిన్నకొత్తపల్లె గ్రామం శోకసంద్రంలో మునిగింది. ఒంటిమిట్ట, రాజంపేట, కడప నుంచి పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు హాజరై బాబు మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కడప టీడీపీ నాయకులు బి.హరిప్రసాద్, ఒంటిమిట్ట టీడీపీ మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, రాష్ట్ర టీడీపీ మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ, కడప కౌన్సిలర్ కట్టా రమేష్‌బాబు, టీడీపీ మాజీ ప్రధాన కార్యదర్శి పిపి రమణ, టీడీపీ మాజీ ఉప మండలాధ్యక్షుడు నామాల వెంకటయ్య, నామాల వెంకటసుబ్బయ్య, చేనేత కార్మిక నాయకుడు చింతగింజల సుబ్రమణ్యం, కొండమాచుపల్లె మాజీ సర్పంచ్ శ్రీహరి, మాజీ ఎక్సైజ్ సీఐ అంగదాల వెంకటసుబ్బయ్య, మైనార్టీ వైసీపీ నాయకులు జాకీర్ హుసేన్, విశాలాంధ్ర విలేకరి గుంద్రాతి మహేశ్వరయ్య, పెద్దఎత్తున టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పారువేట ఉత్సవంలో పాల్గొన్న పుత్తా

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరు వద్ద ఉన్న పెన్నా నదిలో పార్వేట ఉత్సవానికి కమలాపురం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నర్సింహారెడ్డి పాల్గొన్నారు. సోమవారం చెన్నూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చిన పుత్తా నరసింహారెడ్డి అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి పార్వేట ఉత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, ఇందిరెడ్డి శివారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, కుంచెం రామకృష్ణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జి తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులకు షబ్బీర్, టిడిపి నాయకులు హనుమంతు రెడ్డి, ఆవుల పవన్ కుమార్ రెడ్డి, పాలగిరి సుదర్శన్ రెడ్డి, మన్నూరు అక్బర్, బీసీ మండల ఉపాధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, బీసీ అధ్యక్షులు ఆటో బాబు, ఆకుల చలపతి, కల్లూరు ఓబుల్ రెడ్డి, జడ లక్ష్మీనారాయణ, బాల గురయ్య, కొండపేట సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మంజూరు అహ్మద్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీపీ గ్రామంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఎంపీపీ వీరనారాయణ రెడ్డి స్వగ్రామమైన మల్లేపల్లె పంచాయతీలోని చెంచయ్య గారి పల్లె గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మెన్ నాగేశ్వరరెడ్డి లు సీతారాముల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురవీధులలో సీతారాముల గ్రామోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం కుందేలు పార్వట కార్యక్రమమును ఎంపీపీ వీరనారా యణ రెడ్డి, సహకారసంఘం మాజీ చైర్మెన్ నాగేశ్వరరెడ్డిలు ప్రారంభించారు. మహిళలు, యువకులు అధిక సంఖ్యలో హాజరై పార్వేట కార్యక్రమాన్ని తిలకించారు. యువకులు డ్యాన్స్‌లతో సందడి చేశారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎంపీపీ వీరనారాయణ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సంక్రాంతి సంబరాల్లో పలు గ్రామాలలో కూడ మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు కబడ్డీ, క్రికెట్ కార్యక్రమాలను గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండారెడ్డి, మండల వైసీపీ నాయకులు బసిరెడ్డి దుగ్గిరెడ్డి, నాగిరెడ్డి, పాలరామిరెడ్డి, జోగయ్య, సొసైటీ డైరెక్టర్ పుట్టా పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : 1989-90 విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1989 -90 విద్యా సంవత్సరంలో మొత్తము 100 విద్యార్థులకు గాను ఈ కార్యక్రమానికి 70 మంది పూర్వ విద్యార్థులు ఆనందోత్సవాలతో పాల్గొన్నారు. 33 ఏళ్ల క్రితం చదువుకున్న రోజులు వారు చేసిన అల్లరి, ఆటల పాటలు,తమ స్నేహితులతో కలిసి ఆనందంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని పలకరించుకున్నారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయుల కు పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు ఉన్నత స్థితిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. పూర్వపు విద్యార్థులు గోపాల్, సిరాజ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు



విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు నందు సంక్రాంతి పురస్కరిం చుకొని ముగ్గులు పోటీల్లో విద్యార్థులు సాధించిన వారికి ఎస్ఐ విష్ణువర్ధన్ బహుమతులు అందజేశారు. సోమవారం సంక్రాంతి సందర్భంగా వల్లూరు గ్రామంలో ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అందరికీ కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఆనందంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ మోహన్ రావు, ప్రవీణ్ కుమార్, బుసిపాటి కరుణాకర్, సతీష్, బాలచంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పారువేట ఉత్సవాలు

విశాలాంధ్ర - మైదుకూరు : సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మైదుకూరులోని శ్రీ లక్ష్మీ మాధవరాయుడు శ్రీదేవి భూదేవిలతో పారువేటకు బయలుదేరిన శ్రీ మాధవరాయ స్వామి ఆకర్షణగా నిలిచిన కేరళ బ్యాండు కోలాటం విచిత్ర వేషధారణ భక్తులను ఆకట్టుకుంది. స్వామి వారికి భక్తులు కాయకాపురం సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

సంక్రాంతి రైతుల పండుగ:మంత్రి రోజా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంక్రాంతి అనగానే రైతుల పండుగని టూరిజం శాఖ మంత్రి నగిరి ఎమ్మెల్యే సినీ నటి ఆర్కే రోజా అన్నారు ఆదివారం శెట్టిపల్లి గ్రామం తిమ్మక్క గారి పల్లెలో వారి సోదరులు మాజీ జెడ్పిటిసి ఉపేంద్ర రెడ్డి రమేష్ నాగ రెడ్డి జెడ్పిటిసి గొర్ల కవిత వారి కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అందుతూ సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. సంక్రాంతి అనగానే అందరి జీవితాల్లో చీకటిపోయి వెలుగును నింపడమే సంక్రాంతి పండుగ అన్నారు రైతులు పెట్టిన పంటలు చేతికి అంది ధాన్యంఇంటికి చేరి నా తర్వాత వచ్చే మొదటి పండుగ సంక్రాంతి అన్నారు సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడం జరుగుతుందన్నారు. తిమ్మక్క గారి పల్లెలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు ప్రతివగరు సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు పెద్ద బిడికి సర్పంచ్ వెంకటరమణ నాయక్ కో ఆప్షన్ మాజీ సభ్యులు జాఫర్ ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి పి.సి. యోగేశ్వర్ రెడ్డి: ఎమ్మెల్యే మేడా

సంక్రాంతి సందర్భంగా 1000 మంది పేదలకు బట్టల పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని తాళ్లపాక పంచాయతీలో ఉన్నటువంటి పేద ప్రజలను ఆదుకునేందుకు వైయస్సార్సీపి నాయకులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు పి.సి. యోగేశ్వర్ రెడ్డి పేద ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షనీయమని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి అన్నారు. ఆదివారం మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తాళ్లపాక గ్రామపంచాయతీలో యోగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసంలో పేద ప్రజలకు బట్టల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఇష్టమైన పండుగ సంక్రాంతి అన్నారు. ఈ పండుగను పేద ప్రజలు కూడా సుఖ సంతోషాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది సంక్రాంతి పండుగకు పేద ప్రజలకు యోగేశ్వర్ రెడ్డి బట్టలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సొంత ఊరిపై ఉన్న మమకారంతో పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మానవత్వాన్ని చాటుకోవడం జరుగుతుందన్నారు. సంక్రాంతి పండుగ రోజున సుమారు100 మంది మహిళలకు చీరలు, పురుషులకు పంచలు పంపిణీ చేయడం సేవకు ప్రతిరూపం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరీ శంకర్, ఎంపీటీసీ మధుసూదన్, వైఎస్ఆర్సిపి నాయకులు బాలరాజు అర్జున్ రాజు, శేఖర్ రాజు, మధుసూదన్ రెడ్డి, సాంబ రాజు, శివారెడ్డి, ప్రభాకర్ నాయుడు, వై రాజశేఖర్ రాజు, భాస్కర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రాజు, గంగయ్య, బాలరాజు, అనిల్ కుమార్ రాజు, వరదారెడ్డి, నాగేశ్వరరావు, డి అంజి, బాలరాజు సుబ్బరాజు, గాడే సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

తండ్రి అడుగు జాడలో యర్రపురెడ్డి అజయ్ రెడ్డి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలంలో సంక్రాతి పండుగ మూడు రోజుల నుండి సంక్రాంతి సంబరాలు. ఓ వైపు దేవాలయ నిర్మాణానికి విరాళాలు. మరోవైపు తల్లి యర్రపురెడ్డి జయమ్మ ఆధ్వర్యంలో 500 మందికి పేద మహిళలకు చీరల పంపిణీ. యువతకు బ్యాట్మింటన్ టోర్నమెంట్, క్రికెట్ టోర్నమెంట్ ఎన్నడు లేని విధంగా తాడు లాగుడు పోటీలు బహుదానదిలో నిర్వహిచారు. పేద ప్రజలకు ధన ధర్మాలు చేయడం సుండుపల్లిలో మనందరి నాయకుడు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి.

అంబరానంటిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని అన్ని గ్రామాలలో సంక్రాంతి పండుగ ఘనంగా జరుపకోవడం జరిగింది శనివారం నాడు భోగి పండుగ భోగి మంటలు వేసి కొత్త బట్టలు ధరించి ఇంటిముంగిట కళ్ళాపి చల్లి రంగవల్లులతో అలంకరించారు. ఆదివారం నాడు మకరసంక్రాంతికి ఉత్తరాయణ పుణ్యకాలం సందర్భంగా పెద్దలకు తర్పణాలు విడిచి పెద్దలను స్మరించుకుంటూ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం సమధుల వద్దకు వెళ్లి పెద్దలకు కాయ కర్పూరము సమర్పించి వారిని స్మరించుకోవడం జరిగింది. సోమవారం నాడు కనుమ పండుగ సందర్భంగా పశువులను నీళ్ళతో కడిగి వాటి కొమ్ములకు రంగులు అద్ది వాటిని ముస్తాబు చేసి వాటికి ఇష్టమైన పలహారాలు వండి పెట్టి పండ్లు కూరగాయలు పశువులకు నైవేద్యంగా సమర్పించడం పందారపు బండ్లు కట్టి ఊరేగించడంజరిగింది. ఆలాగే మహిళలు పేడ పసుపు లతో గౌరమ్మను ఏర్పాటు చేసి పూలు పండ్ల తో పసుపు కుంకుమ తో పూజించి గొబ్బెమ్మ కు ఇంటింటి వద్ద గౌరమ్మ పాటలు పాడి మేళా తాళాలతో మంగళ వాయిద్యాల నడుమ భాణసంచా పేల్చుతూ ఘనంగా ఊరేగించి అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్థానిక గుంజన ఏరులో నిమజ్జనం చేయడం జరిగింది.

మంత్రిని, ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన కే.కే.రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం కనుమ పండుగ రోజున విందుకు ఆహ్వానించడంతో వీరబల్లికి విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని అమెరికా ఆటా కన్వెన్షన్ డైరెక్టర్ కే. కే. రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం వీరబల్లి ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డితో కలిసి అమెరికాలో తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఎంపీ మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. వీరి వెంట సుబోధ్ రెడ్డి పాల్గొన్నారు.

రఘునాధ రెడ్డి మృతి బాధాకరం:ఎమ్మెల్యే



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఓబులవారిపల్లికి చెందిన జబ్బిరెడ్డి రఘునాథ్ రెడ్డి మృతి బాధాకరమని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్,కోడూరు మండల వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ వెంకటరెడ్డి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.రఘునాథ్ రెడ్డి పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతికి సంతాపం వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆందోళన చెందవద్దు, భయపడకు మీకు మేమున్నాం అని ఎమ్మెల్యే రఘునాథ్ రెడ్డి తనయుడు మహేష్ కు భుజం తట్టి భరోసా ఇచ్చారు. రఘునాధ రెడ్డి మృతి విషయం తెలుసుకున్న వారు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి పార్థివ దేహం పై పూలమాలు వేసి నివాళులు అర్పించారు. పెద్ద దిక్కు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. జబ్బిరెడ్డి రఘునాథరెడ్డి కుటుంబంలో, మరియు ఓబులవారిపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం



విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని పెద్దినేని కాల్వ గ్రామ పంచాయతీ బూడిదేటిపల్లిలో నిర్మించిన రామాలయం అభివృద్ధికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అజయ్ కుమార్ రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులు అరుణ్ నాగిరెడ్డి, అజంతమ్మలతో కలిసి శనివారం అందజేశారు. ఆలయ అభివృద్ధికి నగదును అందజేసి ఆయన ఔదార్యాన్ని చాటుకున్నారని గ్రామస్తులు ఘనంగా వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. అదేవిధంగా అదేవిదంగా యర్రపురెడ్డి అరుణ్ నాగిరెడ్డి 25 వేల రూపాయలు ఆలయ నిర్మాణానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నమస్తే జనశక్తి దినపత్రిక సీఈవో రవి ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ రెడ్డమ్మ, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నది చంద్రబాబే:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నది మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, అతని అనుచరులేనని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. సోమవారం పీలేరు పర్యటనలో కార్యకర్తల పరామర్శ పేరుతో చంద్ర బాబు మాట్లాడిన తీరుపై ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రాయ చోటిలో తీవ్రంగా ఆక్షేపించారు. రాష్ట్రంలో తీవ్రవాదం ,ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాలను అణచివేసింది తానేనని చంద్రబాబు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో నక్సలిజం, ఫ్యాక్షనిజం, తీవ్రవాదం రౌడీయిజం రాజ్యమేలిన విషయం ప్రజలు మర్చిపోలేదు అన్నారు. నక్సలిజం కారణంగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఒక శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు హత్యకు గురైన విషయం గుర్తు చేసుకోవా లన్నారు. మీ పాలనలో నక్సలిజం, రౌడియిజం కారణంగా ఎంతోమంది ప్రజా ప్రతినిధులు, అధికారులను పొట్టన పెట్టుకోగా, మరి ఎందరో ఊర్లు వదిలి బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని తల దాచుకున్న విషయం మరిచారా అంటూ నిలదీశారు. అంతకంటే దారుణంగా మీకున్న అధికారాన్ని అడ్డుపెట్టుకొని కుటిల రాజకీయ పన్నాగంతో వంగవీటి రంగాను హత్య చేయించినది, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడన్న పింగళి దశరథ రామయ్యను ఆటోలో వెళుతుండగా నడిరోడ్డుపై హత్య చేయించిన సంఘటనలను కూడా రాష్ట్ర ప్రజలు నేటికీ మర్చిపోలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో శాంతిభద్రతలు అల్లకల్లోలంగా ఉన్న పరిస్థితుల్లో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వాటిని కూకటివేళ్లతో పెకలించి ప్రజా పాలన అంటే ఏంటో చూపించారన్నారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తన ఐదేళ్ల పాలనలో కూడా చంద్రబాబు నాయుడు మా పార్టీ నాయకులు రౌడీలు, కార్యకర్తలు ఏమి చేసినా చూసి చూడ నట్లు వెళ్లాలంటూ జిల్లా కలెక్టర్లకు, ఎస్పీలకు ఆదేశించిన విషయం మరిచావా బాబు అంటూ ఆయన నిలదీశారు. నేడు జగన్ మోహన్ రెడ్డి కూడా రాష్ట్రంలో రౌడీమూకలు, గుండాలపై కఠిన చర్యలు చేపడితే మా కార్యకర్తలు, నాయకులపై దాడులు చేస్తున్నారంటూ ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ విమర్శలు గుప్పించారు. నాడు గుంటూరు పట్టణంలోని మైనార్టీల పైన దేశ ద్రోహం కేసు నమోదు చేయించి వారిని చిత్రహింసలకు గురి చేసిన విషయం ఈ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదన్నారు. రాయచోటి పట్టణంలో కూడా అమాయకులైన మైనార్టీలపై కేసులు నమోదు చేయించిన విషయం గుర్తుంచుకోవా లన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాయచోటి మైనార్టీలపై నమోదైన తప్పుడు కేసులను చట్ట ప్రకారం తొలగించే ప్రయత్నం చేస్తే కోర్టుకు వెళ్లి వాటిపై స్టే తెచ్చినది మీరు కాదా అని శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి పాలనతో తనకు రాజకీయ భవిష్యత్తు లేదన్న అక్కస్సుతోనే తనకున్న కొన్ని వ్యవస్థల బలంతో శాంతిభద్రతలను క్షీణించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు పరిరక్షిస్తూ, ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తున్న పోలీసుల మనో స్థైర్యాన్ని దెబ్బతీసేలా చంద్రబాబు నాయుడు మాట్లాడుతున్నరంటూ ఆయన మండిపడ్డారు. రోజుకు రూ 5 కోట్ల రూపాయల ఖర్చుతో జడ్ ప్లస్ కేటగిరి పోలీసులతో రక్షణ పొందుతున్న మీరు పోలీసుల సాయం లేకుండా ఒక్క అడుగు బయటకు వేయగలిగే ధైర్యం ఉందా అంటూ ఎమ్మెల్యే నిలదీశారు. తాను మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి, దేశంలోనే సీని యర్ రాజకీయ నేతను అని చెప్పుకునే చంద్రబాబు పోలీసుల పైన, ముఖ్యమంత్రి,, మంత్రులపైన బాబు వాడుతున్న పదజాలం కామెడీ షోను తలపిస్తోందన్నారు. ఈ కోవలోనే పండుగ రోజున కూడా పీలేరు పర్యటన ఎందుకు చేపట్టారో ఏమి మాట్లాడదలచుకున్నారో ఆ పార్టీ నాయ కులు, కార్యకర్తలకు అర్థంకాని పరిస్థితి నెలకొంది అన్నారు. చంద్రబాబు పిలుపు, పార్టీ ఆదేశాల మేరకు తరలివచ్చిన జనం కూడా బాబు మాటలు విని బాబుకు ఏమైందంటూ జుట్టు పీక్కుంటూ తిరుగు ప్రయాణం చేయడం కనిపించింది.

చంద్రబాబు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి:చింతల

విశాలాంధ్ర-పీలేరు: ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు నాయుడు హుందాగా ఉండాలిగాని, ప్రభుత్వ సమస్యలపై అసెంబ్లీలో, మీడియా ద్వారా తెలియచేప్పాలి, అలాంటిది చంద్రబాబు దిగజారుడు రాజకీయాలు మానుకో కుండా,చిన్న సంఘటనలకు రాజకీయ దుష్ప్రచారం చేయడం బాబూకే ఎరుకఅని,2024లో కుప్పంతో సహా వైసీపీ జెండా ఎగురావేసి మళ్ళీ అధికారలోకి వచ్చేది వైసీపీ ప్రభుత్వం అని సోమవారం సాయంత్రం పీలేరు లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్ర ప్రజలు ఆ పాలనపై విస్తు పోయారని తెలిపారు.వింతపోకడలు చేస్తున్న బాబుకు రానున్న ఎన్నికలకు ప్రజలు బుద్ధి చెప్తారని తెలిపారు. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి నాయకత్వంలో కుప్పంతో సహా రాష్ట్రము లోని అన్ని స్థానాలు గెలుచుకుంటామని ఆయన జోశ్యం పలికారు.ప్రశాంతంగా ఉన్న పీలేరులో మత చిచ్చు పెట్టడానికి బాబు కో వచ్చారయని, అయిన పీలేరు లో ప్రశాంత వాతావరణ ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే శ్రీనాథ్ రెడ్డి, ఇగ్బాల్ అహమ్మద్, సర్పంచ్ హబీబ్ బాషా, వైసీపీ నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుండుపల్లెలో తాడులాగు పోటీలు

వైసీపీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి

విశాలాంధ్ర - సుండుపల్లి : సంక్రాంతి సంబరాలలో భాగంగా స్వర్గీయ యర్రపురెడ్డి ఆదినారాయణరెడ్డి, స్వర్గీయ రవీంద్రా రెడ్డిల స్మారకార్థం యర్రపురెడ్డి అజయరెడ్డి ఆధ్వర్యంలో బాహుదా నది నీటిలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన తాడులాగుడు పోటీలలో మండల వ్యాప్తంగా వేలాది మందిగా ఈ ఆటలలో పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలో తిమ్మసముద్రం టీమ్ విజేతగా నిలిచింది. అట్టహాసంగా జరిగిన పోటీలలో 10 టీమ్‌లు వచ్చాయి. తిమ్మసముద్రం టీమ్ నాలుగు జట్లపై విజయం సాధించి శభాష్ అనిపించుకుంది. రెండవ స్థానాన్ని రాచంవాండ్లపల్లె,మూడవ స్థానాన్ని మడితాడు కురవపల్లె జట్లు నిలిచాయి. విజేత జట్టుకు పోటీల నిర్వాహకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి రెండు పొట్టేళ్లు రెండవ స్థానంలో నిలిచిన టీమ్‌కు ఒక పొట్టేలును, మూడవ స్థానంలో నిలిచిన టీమ్‌కు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు.అనంతరం తిమ్మసముద్రం టీమ్, యువకు లతో పాటు, శివకుమార్ నాయుడు తో పాటు పలువురితో కలిసి నర్సరీ సమీపం నుంచి యువకులు మంగళ వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ళ, కేరింతల నడుమ గ్రామంలోని రామాలయం వరకు పొట్టేళ్లతో వెళ్ళారు. తాడులాగుడు పోటీలకు ఆర్గనైజర్ గా టీచర్ హరికుమార్, బుక్కే విశ్వనాథ నాయక్,ఎరపరెడ్డి రవి ప్రకాష్ రెడ్డి, చమర్తి గంగరాజు,ఎంకేఆర్ జూనియర్ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నాగార్జున, మస్తాన్, నగేష్, ఆరిఫ్, మస్తాన్, సూరి, శివ, వేణు, మజ్ఞు, మేకల ఆజాద్, రాజా, వెంకటేష్, ఏకేరాజు, శంకర, ఆంజనేయులు, తదితరులు పాల్గొని క్రీడలను తిలకించారు.

సంక్రాంతి సందర్బంగా చీరల పంపిణీ

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం ఆరోగ్యపురం, పరికలబండ బిడికీ, ఎన్‌జెఆర్ కాలనీ, బంగ్లా హరిజనవాడ గ్రామాల్లో వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు, ఎస్డీ హెచ్ ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డివిఎస్ చక్రవర్తి రెడ్డి, డి.రామ్ సునీల్ రెడ్డి 300 మంది పేదలకు ఆదివారం చీరల పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్బంగా వీరు చీరలు పంపిణీ చేయడం ఆనవాయితీగా సాగుతోంది. ఇందులో భాగంగా ఈసారి కూడా పేదలకు చీరలు పంపిణీ చేశారు.

ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి : ప్రేమ విఫలమైన ఓ యువకుడు బ్లేడుతో చేయి కోసుకుని ఆత్మహత్యాయత్నకు ప్రయత్నించిన ఘటన మదనపల్లెలో ఆదివారం జరిగింది. మదనపల్లి రూరల్ పోలీసుల కథనం మేరకు మదనపల్లి మండలం బసినికొండ పుంగనూరు రోడ్డు నెమలి నగర్ వడ్డిపల్లిలో కాపురం ఉంటున్న భవన కార్మికుడు గంగాధర్(19) అదే ప్రాంతానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమించాడు. ఆమె ప్రేమను నిరాకరించిందని కత్తితో చేయి కోసుకున్నాడు. గమనించిన స్థానికులు సహచరుల సాయంతో అతడిని చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

హెూరాహెూరీగా సాగిన ఫైనల్ మ్యాచ్

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని అరవపల్లి గ్రౌండ్ నందు సంక్రాంతి సంబరాలలో భాగంగా చివరి రోజైన సోమవారం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠంగా ముగిసింది. గత 8 రోజులుగా మొత్తం 26 టీంలు పాల్గొని హెూరాహెూరీ గా సాగినటువంటి మ్యాచ్ లు ప్రముఖ విద్యావేత్త, టీడీపీ సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు సహాయ సహకారాలతో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ సమ్మెట శివ ప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దల విజయ్ సాగర్ ముఖ్య అతిథిగా అర్షద్ వర్సస్ కుమ్మరపల్లి టీం ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మొదటగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అర్షద్ టీం 18 ఓవర్లుకు గాను 8 వికెట్స్ కోల్పోయి139 రన్స్ చేశారు. తరువాత బ్యాటింగ్ చేసిన కుమ్మరపల్లి టీం 18 ఓవర్లు కు 7 వికెట్స్ కోల్పోయి 131 రన్స్ కొట్టారు. 8 రన్స్ తేడాతో అర్షద్ టీం గెలవడం జరిగింది. ప్లేయర్స్ కు అందరికి ఎద్దల విజయ సాగర్ మరియు సమ్మెట శివ ప్రసాద్ లు మెమొంటోస్ మరియు ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగినది. మ్యాన్ అఫ్ ది మ్యాచ్ గా గ్రీష్మంత్ రెడ్డి, మ్యాన్ అఫ్ ది సిరీస్ గా శివ కోటిలను ప్రకటించాగా విన్నర్ అర్షద్ టీం కు 30 వేలు ప్రైజ్ మనీ తో పాటు ట్రోఫీని అందచేశారు. రన్నర్ గా కుమ్మరపల్లి టీం కు 20 వేలు ప్రైజ్ మనీ తో పాటు ట్రోఫీను అందచేశారు. భోజన ఏర్పాట్లు తో పాటు మొత్తం 26 టీం మెంబెర్స్ కు మేమేంటోస్ లను అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమంములో ఆర్గనైసర్స్, అంపైర్స్ మరియు పిచ్ క్యురేటర్ కు రెమ్యూనరేషన్ తో పాటు మెమెంటో లు అందచేయడం జరిగినది. ఈ కార్యక్ర మంలో తాటి సుబ్బా రాయుడు, కానకుర్తి వెంకటయ్య, కుర్రా మణి,పోతురాజు మస్తానయ్య,తుంటి రమణయ్య, భువన బోయిన నరసయ్య, ఏనుగుల బాలంజనేయులు,సమ్మెట మహేష్, మాడపూరి శ్రీరాములు,తోట శివ శనకరయ్య తదితరులు పాల్గొన్నారు.

రామ్మూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏపీఎండీసీ డైరెక్టర్

విశాలాంధ్ర-పీలేరు: మాదరంపల్లి ఉప సర్పంచ్ రామ్మూర్తి మృతి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి,కలికిరి మండలం గుండ్లూరు సమీపంలో ఆదివారం సాయంత్రం సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వాల్మీకిపురం మండలం మాదరంపల్లి ఉపసర్పంచి రామ్మూర్తి మరణిం చడం జరిగింది విషయం పోలీసులు తెలిపారు.సమాచారం తెలుసుకున్న ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి వెంటనే కలికిరి మండలం గవర్న మెం ట్ వైద్యశాల దగ్గర మార్చురీ కి చేరుకొని మరణానికి సంబంధించిన కారణాలు పోలీసు వారిని అడిగి తెలుసు కున్నారు.దిగ్భ్రంతి కి గురైన కుటుంబ సభ్యులకు అన్ని విధా ల ఆదుకుంటానని భరోసా ఇచ్చారు తనతోపాటు మం డల నాయకులుసతీష్ రెడ్డి,వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్డమ్మ దేవస్థానానికి గోవు దానం

విశాలాంధ్ర-గుర్రం కొండ: మకర సంక్రాంతి పర్వదిన సందర్భంగా మండలంలోని చెర్లోపల్లిలో వెలసిన శ్రీ రెడ్డమ్మ దేవస్థానానికి ఆలయ చైర్మన్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతి నివాసులు అయినటువంటి నవకుల భరత్ భూషణ్ కుటుంబం అమ్మవారికి గోవును దానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయ ప్రకారం అన్ని ధనాలకంట గోవు దానం చాలా విశిష్టత మైనదని అమ్మవారికి తమ కుటుంబం ఈ విధంగా మకర సంక్రాంతి రోజున ఆలయానికి గోవును అంకితం చేయడం చాలా శుభ పరిమాణం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈవో మంజుల మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

కుమార్తె అదృశ్యంపై తండ్రి ఫిర్యాదు

- కేసు నమోదు చేసిన పోలీసులు



విశాలాంధ్ర - రామసముద్రం : డిగ్రీ చదువుతున్న యువతి అదృశ్యమైన సంఘటన రామసముద్రం మండలంలో చోటుచేసుకుంది.యువతి తండ్రి శ్రీనివాసులు కథనం మేరకు వివరాలు.తాము మండలంలోని ఊలపాడు పంచాయతీ,కనగానిలో నివాసముంటున్నామన్నారు.తన కుమార్తె కె.గాయత్రి (17) పుంగనూరు పట్టణంలోని ఎంసీవీ డిగ్రీ కళాశాల నందు మొదటి సంవత్సరం డిగ్రీ చదువుతోందని,ఈనెల 12వ తేదీ ఎప్పటిలాగే ఇంటి నుండి కళాశాలకు వెళ్లిందని,అయితే ఇంటికి తిరిగి రాలేదన్నారు.దీంతో చుట్టుపక్కల ప్రాంతాలు,బంధువులు,స్నేహితుల ఇళ్లలో వెతికినప్పటికీ తన కుమార్తె ఆచూకీ లభించలేదన్నారు.ఇక చేసేది లేక పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.పోలీసులు చొరవ తీసుకొని తన కుమార్తె ఆచూకీని కనిపెట్టాలని విజ్ఞప్తి చేశారు.యువతి తండ్రి ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసి,దర్యాప్తు చేపట్టామని ఎస్.ఐ.రవీంద్రబాబు

మంత్రి రోజాను కలిసిన యర్రపురెడ్డి అజయ్ రెడ్డి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె సంబేపల్లి మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.ఉపేందర్ రెడ్డి స్వగృహంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజాను సంక్రాంతి సందర్భంగా మర్యాదపూర్వకంగా సుండుపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, రెడ్డిచెర్ల ధనుంజయ, శీను, తదితరులు కలిసి సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.

కోడిపందెం ఆడుతున్న ఐదుగురు అరెస్ట్

విశాలాంధ్ర - రామసముద్రం : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కోడిపందెం ఆడుతున్న ఐదుగురిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు రామసముద్రం ఎస్.ఐ.రవీంద్ర బాబు పేర్కొన్నారు.ఆయన కథనం మేరకు వివరాలు.సంక్రాంతి పర్వదినం వేళ కోడి పందెం మరియు పేకాట స్థావరాలపై నిఘాపెట్టి తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు.ఇందులో భాగంగా మండలంలోని చెంబకూరు పంచాయతీ,టేకుపల్లి సమీపంలోని టేకుపల్లి చెరువు వద్ద ఎం.గంగాధర్, బి.విశ్వనాథ్,ఎం.నరసింహులు,కే.సురేంద్ర,జి.మల్లికార్జున అనే వ్యక్తులు కోడిపందాలు ఆడుతూ పట్టుబడ్డారన్నారు.ఐదుగురు వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి కోళ్ల సహాయంతో కోడి పందెం ఆడుతుండగా,వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.3,200 మరియు రెండు కోడి పుంజులు స్వాధీనం చేసుకున్నామన్నారు.అనంతరం నిందితులపై గ్యాంబ్లింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు.ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్.ఐ.రవీంద్ర బాబు

కలికిరిలో ఘనంగా సంక్రాతి సంబరాలు

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి శివారులోని కలకడ రోడ్ లో గల అంకాలమ్మ గుడి వద్ద ఆదివారం సాయంత్రం ఘనంగా సంబరాలు జరిగాయి, నిర్వాహకులు కబాడీ పోటీలు, ముగ్గుల పోటీలు, ఉట్టి పోటీలు మొదలగు నిర్వహించి విజేతలకు బహుమతులు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి న్ సురేష్ మరియు యస్ ఐ లోకేష్ రెడ్డి చేతుల మీద అందచేసారు, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నరు, కాగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనగా ఎలాంటి అవంచానీయ సంఘటనలు జరగకుండా కలికిరి పోలీస్‌లు యస్ ఐ లోకేష్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

ఇసుక టిప్పర్ ఢీకొని దుర్మరణం

విశాలాంధ్ర-మదనపల్లి: ఇసుక టిప్పర్ ఢీకొని స్కూటరిస్టు దుర్మరణం పాలైన సంఘటన ఆదివారం పెద్దతిప్పసముద్రం మండలంలో జరిగింది. ఎస్ ఐ మధు రాముడు కథనం మేరకు కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా, సిల్లవారిపల్లికి చెందిన మల్లికార్జునరెడ్డి(32) సొంత పనిపై బైకులో పీటీఎం కు వస్తుండగా ఆదివారం సాయంత్రం పీటీఎం మండలంలోని చెన్న రాయుని పల్లి వద్ద ఆంధ్ర నుంచి కర్ణాటకకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ బైకుపై బోల్తాపడి మల్లికార్జున రెడ్డి అక్కడి కక్కడే దుర్మరణం చెందాడు. ఘటన సమాచారం అందుకున్న ఎస్ఐ మధురాముడు సంఘస్థలన్ని పరిశీలించి పంచిన మహానంత మృతదేహాన్ని మదనపల్లి జిల్లా ఆస్పత్రిలోని మార్చరీకి తరలించారు. అనంతరం మృతిని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్



విశాలాంధ్ర-మదనపల్లి: టోర్నమెంట్ విజేతలో కట్టు బావికి టీం విజేత రామ సముద్రం మండ లంలో జరిగిన సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్లో కట్టుబావికి చెందిన టీం యువ కులు విజేతగా నిలిచారు. మొదటి బహుమతి 10,116 గెలు పొందినట్లు ఆనంద వ్యక్తం చేశారు. కట్టుబావి యువకులు సభ్యులు పాల్గొన్నారు

పేదలకు బట్టలు పంపిణీ



విశాలాంధ్ర - రాజంపేట: సంక్రాంతి పర్వ దినాన్ని పుర స్కరించుకొని పట్టణ కేంద్రంలో న్నటువంటి నిరుపేదలకు తుంగా చిన్నపరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు తుంగా రమణారెడ్డి, తుంగా రామచంద్రారెడ్డి, తుంగా గోపాల్ రెడ్డి లు నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు లక్ష్యంగా ప్రతి సంవత్సరం బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.